జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు జోగుళాంబ క్రీడాకారులు

జాతీయ స్థాయిఅథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

గద్వాల, ఫిబ్రవరి 13 : జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన 13మంది అథ్లెటిక్స్ క్రీడాకారులు జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీసన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే 19వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ మీట్‌లో పాల్గొనేందుకు జిల్లా క్రీడాకారులు మంగళవారం బయలుదేరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను డీవైఎస్ ఆనంద్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జితేందర్ అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సతీశ్, వెంకట్రాములు, ఆ ంజనేయులు, నగేశ్‌బాబు, కృష్ణయ్య,భర త్‌కుమార్ పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్ అఫీషియల్ రెఫరీగా హైదర్ బాషా

అలంపూర్, ఫిబ్రవరి 13:జాతీయ స్థాయి అథ్లెటిక్స్ అఫీషియల్ రెఫరీగా ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన పీఈటీ హైదర్ బాషా ఎంపికయ్యారు. పదోపటాలంలోని సాయుధ చైతన్య పాఠశాలలో పనిచేస్తున్న బాషా ఈనెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అహ్మదాబాద్‌లో నిర్వహించే 19వ జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్ క్రీడలకు జాతీయ రెఫరీగా ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ రెఫరీ పరీక్ష లో హైదర్ బాషా 59వ ర్యాంకు సాధించారు. ఎఫ్ఎస్‌టీవో జాతీయ స్థాయిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాకు ఖ్యాతి తెచ్చారని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీసన్న, కార్యదర్శి సతీష్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జితేందర్, డీవైఎఫ్‌వో ఆనంద్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్, సాయుధ పాఠశాల హెచ్ఎం షాషావలీ అభినందించారు.

జాతీయ అథ్లెటిక్స్‌కు గురుకుల విద్యార్థిని ఎంపిక

ఎంపికైన పూజితతో ప్రిన్సిపాల్, పీఈటీ

కొత్తకోట, ఫిబ్రవరి13: పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పూజిత జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి తెలిపారు. పూజితను ప్రిన్సిపాల్, పీఈటి రాజేశ్వరి, ఉపాధ్యాయులు తోటి విద్యార్థినులు మంగళవారంఅ భినందించారు.

నేడు 'జోగుళాంబ' నిజరూప దర్శనం

నారా బ్రాహ్మణికి స్వాగతం పలుకుతున్న ఆలయ అధికారులు

అలంపూర్, ఫిబ్రవరి 13: జోగుళాంబ అమ్మవారు మాఘమాసం వసంత పంచమి బుధవారం నాడు భక్తులకు నిజ రూపదర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారి మూల విరాట్‌కు అభిషేకం చేసేందుకు భక్తులు కళశాలతో ఊరేగింపుగా వచ్చి సహస్రఘటాభిషేకంలో పాల్గొంటారు. రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో ఐదురోజులుగా వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగోరోజు అమ్మవారి ఆలయంలో అర్చకులు విశేషపూజలు చేశారు. చండీహోమాలు, పవమాన సూక్త పారాయణ హోమాలు, ఆవాహిత దేవతా హోమాలు, మండపారాధన బలిహరణ చివరగా నీరాజన మంత్ర పుష్పాలు మొదలగు పూజలు నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో నిర్వహించిన కుంకుమార్చన, ఖడ్గమాల, త్రిశతి అర్చన మొదలగు పూజలు నిర్వహించారు. మరోవైపు యాగశాలలో అర్చకులు చండీ హోమం నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న బ్రాహ్మణి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కోడలు, నారా లోకేశ్ సతీమణి నారా బ్రహ్మణి మంగళవారం పట్టణంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంవారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయాల్లో అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేశారు. అనంతరం శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి చిత్రపటాలను బహూకరించారు.

వంద శాతం సాధారణ కాన్పులు జరిగేలా చూడాలి

డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

వనపర్తి, ఫిబ్రవరి 13 : జిల్లాలోని ప్రతి ప్రైవేట్ దవాఖానలో నూటికి నూరు శాతం సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ ఆదేశించారు. డీఎంహెచ్‌వో చాంబర్‌లో జిల్లాలోని ప్రైవేట్ దవాఖాన వైద్యులు, మేనేజ్‌మెంట్‌తో సాధారణ కాన్పుల పై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దవాఖానలకు వచ్చే గర్భిణులకు సాధారణ కాన్పుల పరిస్థితులపై వారికి అవగాహన కల్పించాలన్నారు. కాన్పు అనంతరం వారి వివరాలను బర్త్ పోర్టల్‌లోఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెచ్ఈ మధు, ప్రైవేట్ దవాఖాన వైద్యులు, మేనేజ్‌మెంట్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేపల వలలో చిక్కుకొని మత్స్యకారుడు మృతి

ఆత్మకూరు, ఫిబ్రవరి 13 : చేపల వలలో చిక్కుకొని మత్స్యకారుడు మృతి చెందిన ఘటన ఆత్మకూరులో చోటుచేసుకున్నది. పట్టణంలోని 4వ వార్డుకు చెందిన వాకిటి నాగన్న(35) మంగళవారం చేపలవేటకు వెళ్లి మృత్యువాత పడ్డాడు. కొత్తపల్లి వంతెన వద్ద రామన్ పాడ్ బ్యాక్‌వాటర్‌లో చేపలు పట్టేందుకు వెళ్లి ముందే వేసి ఉన్న చేపలవల కాలికి చిక్కుకొని మునిగిపోయాడు. ఇతర మత్స్యకారులు వచ్చి చూసేసరికి అప్పటికే మృతిచెంది ఉన్నాడు. మృతుడు నాగన్నకు భార్య పవిత్ర, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మదనాపురం ఠాణా పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దారులన్నీ నల్లగొండకే..

- **బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో తరలిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు**

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కేఆర్ఎంబీ)కి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ మంగళవారం నిర్వహించిన బహిరంగ సభకు జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బయలుదేరారు. వనపర్తి జిల్లా నుంచి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో తరలివెళ్లారు. అలాగే జోగుళాంబ గద్వాల జిల్లాలో ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్, విజయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.

- నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఫిబ్రవరి 13

చలో నల్లగొండ బస్సు యాత్రను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

పెబ్బేరు నుంచి తరలుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

కొత్తకోట: నల్లగొండ బహిరంగ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నేతలు

బహిరంగ సభ వద్ద బీఆర్ఎస్‌వీ శ్రేణులు

కేటీదొడ్డి: బస్సులో నల్లగొండ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ట్రాఫిక్ నియమాలను పాటించాలి

- **వనపర్తి ఎస్సీ రక్షితా కృష్ణమూర్తి**

పెద్దమందడి, ఫిబ్రవరి 13: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాని ఎస్సీ రక్షితా కృష్ణమూర్తి సూచించారు. మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో ఆంధ్రా టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ శాఖాపూర్ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్రా టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు హెడ్ దీపాతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడుతాయన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రజలు , విద్యార్థులు , ఆటో డ్రైవర్లు ,లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డీన్ సైదయ్య, సంతోష్, బాలమురుగన్, రాకేశ్‌గౌడ్, ఎస్సై శివ కుమార్, పోలీస్, టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్సీ

కొత్తకోట, ఫిబ్రవరి 13 : కొత్తకోట పోలీస్‌స్టేషన్‌ను ఎస్సీ రక్షితామూర్తి మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. స్టేషన్‌లో పెండింగ్ కేసులు, వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు , కేసు దర్యాప్తు వంటి పురోగతిపై సంబంధిత ఎస్సై మంజునాథ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేయాలన్నారు.

ఇద్దరు అదృశ్యం : కేసు నమోదు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 13 : ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుందని పట్టణ ఎస్సై జయన్న తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న మల్లయ్య రాత్రి 10గంటల సమయంలో జనరేటర్ తెస్తానని భార్య ఉమకు చెప్పి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని, బంధువుల ఇండ్లలో వెతికినా సమాచారం లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలిక అదృశ్యం..

జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో సెకండియర్ చదువుతున్న విద్యార్థిని రజిత అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. కళాశాల హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థిని రజిత తన రోజువారీగా 4:30 గంటలకు చదువుకునేందుకు నిద్రలేపగా గేటు తియ్యగానే వెంటనే పారిపోయిందని, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి రజిని ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. విద్యార్థిని కోడేరు మండలం మైలారం గ్రామానికి చెందినదిగా ఎస్సై తెలిపారు.

అదనపు ఎస్పీకి ఫిర్యాదు..

అచ్చంపేట మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ అరుణాశ్రీనివాస్‌పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి ఆర్య వైశ్య సంఘం నాయకులు జిల్లా అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, దేవరాజు, బచ్చురాం, లక్ష్మీనారాయణ ఉన్నారు.

విద్యార్థుల మార్కుల పరిశీలన

వడ్డేపల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన నిర్మాణాత్మక మూల్యాంకనం పరీక్షల్లో వచ్చిన మార్కులను ప్రత్యేక బృందం మంగళవారం పరిశీలించి సూచనలు ఇచ్చారు. శివశివానీ, వాణీవిద్యామందిర్, జెడ్పీహెచ్ఎస్, సరస్వతీ హైస్కూల్ విద్యార్థుల మార్కుల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో శామ్యూల్, నిర్మలజ్యోతి, వెంకటేశ్‌శెట్టి, దేవేందర్‌రెడ్డి, రత్నకుమారి పాల్గొన్నారు.

ఈవీఎం మొదటిస్థాయి ప్రక్రియ పరిశీలన

గద్వాల, ఫిబ్రవరి13 : రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీ ప్రక్రియను ఇంజినీర్ల బృందం చేపట్టగా దీనిని మంగళవారం కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 826 ఈవీఎంలు,769 కంట్రోల్ యూనిట్లు, 930 వీవీ ప్యాట్స్ మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేసినట్లు చెప్పారు. పక్రియ ముగిసిందని, వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు ర్యాండమ్ పద్ధతిన మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, తెలిపారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ వెంకటేశ్వర్లు, మంజుల ఉన్నారు.

ఈవీఎంలు గోదాంలో భద్రపరిచాం

ఈవీఎంలు మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి గోదాంలో భద్రపర్చినట్లు అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ తెలిపారు. ఈవీఎంల మొదటి లెవల్ చెకింగ్ నిర్వహణ అనంతరం మాక్‌పోల్ నిర్వహించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పేజేపీ క్యాంపు సముదాయంలోని గోదాంలో క్రమసంఖ్య ప్రకారం వరుస ఏర్పాటు చేసి సీల్ చేసినట్లు చెప్పారు.

ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

అవరోధాలను అధిగమిస్తేనే ఆనందం

- **జోగుళాంబ గద్వాల ఎస్సీ రితిరాజ్**

గట్టు, ఫిబ్రవరి 13 : అవరోధాలను అధిగమిస్తేనే ఆనందం ఉంటుందనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరిగి మసలు కోవాలని ఎస్సీ రితిరాజ్ స్పష్టంచేశారు. మండలంలోని బోయలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివేక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భీమన్న, గద్వాల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులకు ఎగ్జామ్ కిట్‌లతోపాటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మాట్లాడుతూ విద్యార్థులు విధిగా క్రమశిక్షణను అలవర్చుకొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. తమను కూలీ పనులకు పంపవద్దని, తాము స్థిరపడే వరకు పెళ్లిళ్లు చేయవద్దని తల్లిదండ్రులకు తేల్చిచెప్పాలన్నారు. ఈ క్రమంలోనే చదువులో రాణించి తమ ప్రతిభను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, ఎన్‌టీఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ, సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో ఎస్సీ రితిరాజ్

నాణ్యతా ప్రమాణాలుమె రుగుపర్చాలి

అయిజ, ఫిబ్రవరి 13: ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంట కోత తర్వాత నాణ్యతా ప్రమాణాలు మెరుగు పర్చుకుంటే అధిక ధర వచ్చే అవకాశాలు ఉంటాయని జీవాగ్రో కంపెనీ ప్రతినిధి అమృత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని భూంపురంలో రైతులకు మిర్చి పంట దిగుబడి, నాణ్యతా ప్రమాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జీవాగ్రో తయారు చేసిన ఆర్మచూరను వినియోగించడంతో మిరప పంటలో నాణ్యతా ప్రమాణాలు పెరుగుతాయని, మిరప పంట కోత తర్వాత నాణ్యత పెరగాలంటే ముందుగానే ఆర్మచూర ఉపయోగించడంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆర్మచూర వాడిన మిరప పంటకు, ఆర్మచూర ఉపయోగించని మిరప పంటకు ఉన్న తేడాలను వివరించారు. రైతులకు మిర్చి నాణ్యత, రంగు, బరువు తదితర అంశాలను వివరించారు. ఆర్మచూర వినియోగించి అధిక ధరలకు విక్రయించి లబ్ధిపొందిన రైతులను సన్మానించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు జోగుళాంబ ఆలయ ధర్మకర్త రమేశ్, హరికృష్ణ, నరేశ్, పరశురాముడు, రైతులు పాల్గొన్నారు.

రైతును సన్మానిస్తున్న జీవాగ్రో కంపెనీ ప్రతినిధి అమృత

సేంద్రియఎరు వులతో భూసారం

పెద్దమందడి, ఫిబ్రవరి 13 : సేంద్రియ ఎరువులతో భూసారాన్ని కాపాడుకుందామని మోజర్ల ఉద్యాన కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్య అన్నారు. మంగళవారం మండలంలోని వెల్టూరు గ్రామంలో జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం రెండో రోజు కొనసాగింది. మోజర్ల కళాశాల విద్యార్థులు, ప్రొఫెసర్లు గ్రామంలోని రైతులకు జీవామృతం, వర్మి కంపోస్ట్, పంచగవ్య తయారు చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆమె రసాయనిక ఎరువులు వాడడంతో కలిగే అనర్థాలు, సేంద్రియ ఎరువులతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. అదే విధంగా ఉద్యాన కళాశాల విద్యార్థులు గ్రామంలో బడి మానుకున్న విద్యార్థులు తిరిగి బడిలో చేరేలా చైతన్యపరుస్తూ ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద చిన్నారులకు టీకా వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ విద్య, రైతులు పాల్గొన్నారు.

అవగాహనకల్పి స్తున్న ఉద్యాన కళాశాల విద్యార్థులు

అదనపు కలెక్టర్‌గా మహ్మద్ అసదుల్లా

వనపర్తి, ఫిబ్రవరి 13 : వనపర్తి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్‌గా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని మహ్మద్ అసదుల్లా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏవో భానుప్రకాశ్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన మహ్మద్ అసదుల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

గద్వాల డీఎస్పీగా సత్యనారాయణ

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 13 : గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లు బదిలీకాగా.., ఆయన స్థానంలో నారాయణపేట డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న కే. సత్యనారాయణను నియమిస్తున్నట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. డీఎస్పీ వెంకటేశ్వర్లు మహబుబ్‌నగర్‌కు బదిలీ అయినట్లు తెలిపారు.

ఇంగ్లిష్ ల్యాబ్ అద్భుతం

ఆత్మకూరు, ఫిబ్రవరి 13: జూరాల ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ల్యాబ్ అద్భుతంగా ఉందని జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది అన్నారు. పాఠశాలను సందర్శించిన ఆయన ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం. సంతోష్‌కుమార్ ఏర్పాటుచేసిన ఇంగ్లిష్ ల్యాబ్‌ను వీక్షించారు. ప్రయోగాల రూపంలో చేసే బోధనతో విద్యార్థులు సులువుగా నైపుణ్యాలను సాధించగలరని చెప్పారు. ఆంగ్లపై ఉన్న మక్కువతో ఉపాధ్యాయుడు సంతోష్‌కుమార్ సిద్ధంచేసిన ల్యాబ్ ఆకర్షణీయంగా ఉన్నదన్నారు.

నీటి కుంటలో పడి గొర్రెలు మృతి

కొత్తకోట, ఫిబ్రవరి 13 : నీళ్లు తాగేందుకు వెళ్లిన గొర్రెలు ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందిన ఘటన మండలంలోని కనిమెట్ట శివారులోని కర్ణవాని కుంటలో మంగళవారం చోటు చేసుకున్నది. కనిమెట్ట గ్రామానికి చెందిన నాగన్నయాదవ్ తన గొర్రెలను రోజు మాదిరిగానే నీళ్లు తాగించేందుకు కర్ణవాని కుంటకు తీసుకెళ్లాడు. గొర్రెలు ఒక దానికొకటి తోసుకోవడం వలన ప్రమాదవశాత్తు నీటిలో పడి ఐదు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. దీంతో రూ. 80వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వాపోయాడు.

బాలల హక్కులను పరిరక్షించాలి

ఉండవెల్లి, ఫిబ్రవరి 13: బాలల హక్కులను ప్రతిఒక్కరూ పరిరక్షించాలని ఎంపీపీ బీసమ్మ పేర్కొన్నారు. మండలంలోని తక్కశిల జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బీసమ్మ, ఐసీడీఎస్ సీడీపీవో సుజాత మాట్లాడారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో పద్మమ్మ, బాలల పరిరక్షణ జిల్లా అధికారి రవి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు ఉన్నారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాలి

కొత్తకోటలో ర్యాలీని ర్వహిస్తున్న ఆటోడ్రైవర్లు

కొత్తకోట,ఫిబ్రవరి13 : రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోడ్రైవర్లకు పూట గడవడం కష్టంగా మారిందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆటో కార్మికులు మంగళవారం ర్యాలీ నిర్వహించిన సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ మాట్లాడారు. విద్యావంతులై కూడా ఉద్యోగం దొరకక స్వయం ఉపాధి కింద ఆటోడ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వారికి శాపంగా మారిందన్నారు. రోడ్డు రవాణా కార్మికులకు ప్రమాదకరమైన సెక్షన్ 106 రద్దు చేసి ఆటో, క్యాబ్ డ్రైవర్లకు నెలకు జీవనభృతి రూ. 4500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఎస్ఎస్ సెక్షన్ ప్రకారం రోడ్డు ప్రమాదాలు జరిగితే డ్రైవర్లకు ఐదేండ్ల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించడంతోపాటు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రసాద్, ఆంజనేయులు, ప్రభాకర్, ఆనంద్, ఆశీర్వాదం, కురుమూర్తి, శేఖర్‌గౌడ్, కుమార్ ఉన్నారు.

పరిరక్షణ కమిటీ భరోసాగా ఉండాలి

మల్దకల్, ఫిబ్రవరి 13 : గ్రామాల్లో బాలల హక్కులను కాపాడడంలో బాలల పరిరక్షణ కమిటీ భరోసాగా ఉంటుందని స్పెషల్ ఆఫీసర్ కమలాదేవి అన్నారు. మండలంలోని పెద్దపల్లిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హారిక, హెల్త్ అసిస్టెంట్ పద్మమ్మ, స్కూల్ టీచర్ జయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ ప్రశాంతి, ఆశ వర్కర్ ఈరమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం: తల్లీబిడ్డ క్షేమం

పాన్‌గల్, ఫిబ్రవరి 13 : అంబులెన్స్‌లో మహిళ ప్రసవించిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం శాగాపూర్‌కు చెందిన పద్మకు మంగళవారం పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వారు మహిళను అంబులెన్స్‌లో మండలకేంద్రంలోని పీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు అధికమయ్యాయి. అంబులెన్స్‌లోనే ఈఎన్‌టీ శశి, పైలట్ మహేశ్ ఆమెకు ప్రసవం చేయగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం పాన్‌గల్ పీహెచ్‌సీకి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9